బీఆర్ఎస్ ఆధ్వర్యంలో క్యాలెండర్ ఆవిష్కరణ

రూరల్ మండల క్యాలెండర్ ఆవిష్కరణ చేస్తున్న మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్

పాల మూరు, జనవరి 11: బీఆర్ఎస్ మహ బూబ్‌నగర్ రూరల్ మండల కార్య వర్గానికి చెందిన 2025 సంవత్సర క్యాలెండర్‌ను శనివారం మాజీ మంత్రి శ్రీనివా స్‌గౌడ్, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రాజేశ్వర్ గౌడ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రాజేశ్వర్‌లో కలిసి జిల్లా కేంద్రంలో ఆవిష్కరించారు. కార్య క్రమంలో మాజీ ఎంపీ పీ సుధాశ్రీ రాఘ వేందర్‌గౌడ్, మాజీ సర్పంచులు చంద్ర కళ వెంకటస్వామి, ముడా మాజీ చైర్మన్ గంజి వెంకన్న, ముడా మాజీ డైరెక్టర్ ఆంజ నేయులు, బీఆర్ఎస్ పట్ట ణాధ్య క్షుడు శివరాజ్ పాల్గొన్నారు.

పింఛన్ల విషయం జనవరి 26 అయ్యాక చూద్దాం

● పాలమూరు ఎంపీ డీకే అరుణ

మహిళలకు సర్టిఫికెట్లను అందజేస్తున్న ఎంపీ డీకే అరుణ

భూత్పూర్, జనవరి 11: రాష్ట్రంలో వృద్ధాప్య పింఛన్లు ఈనెల 26వ తేదీన ఇస్తామని సీఎం అంటున్నారు.. చూద్దాం ఎన్ని ఇస్తాడోనని మహ బూబ్ నగర్ ఎంపీ డీకే అరుణ అన్నారు. శని వారం మున్సిపాలిటీలోని అమిస్తాపూ ర్‌లో కౌన్సిలర్ తైసీన్‌ఫాతిమా బేగం 50మంది మహి ళలకు ఉచితంగా కుట్టు మిషన్లను పంపిణీ చేశారు. కార్యక్రమా నికి ఎంపీ ముఖ్యఅతి థిగా హాజరై మాట్లాడారు. మహి ళలు ఆర్థికంగా ఎద గడానికి చేతివృత్తులను నేర్చుకొని నైపు ణ్యాన్ని సంపాదించాలని సూచించారు. చేతివృత్తులే కాకుండా, బ్యూటీషియన్, ఎంబ్రా యిడరీ పనులను నేర్చుకోవా లని తెలిపారు. అనంతరం కుట్టు మిషన్ చేర్చుకున్న మహి ళలకు సర్టిఫికేట్లను అంద జేశారు. ఈ విషయం మాట్లాడు తుండగా కొందరు మహి ళలు వచ్చి పింఛన్లు ఎప్పుడిస్తారని ఎంపీని ప్రశ్నిం చగా.. రాష్ట్ర ప్రభుత్వం జనవరి 26వతే దీని నిర్ణయించిందికదా.. చూద్దామ న్నారు. అర్హులందరూ పింఛన్లకు దర ఖాస్తు చేసు కోవాలని సూచించారు. శిక్షణ పూర్తి చేసుకున్న మహి ళందరూ విశ్వకర్మ పథకానికి దర ఖాస్తు చేసు కోవా లని, వారికి రుణాలు మంజూరు చేసేలా చర్యలు తీసుకుం టానని హామీ ఇచ్చారు. అభివృద్ధి పనులకు రాజ కీయ పార్టీలక తీతంగా అందరు సహకరించా లని కోరారు. కార్యక్రమంలో మున్సి పల్ చైర్మన్ సత్తూర్ బస్వరాజ్‌గౌడ్, పార్టీ జిల్లా నాయకులు సుదర్శన్‌రెడ్డి, శ్రీనివా స్‌రెడ్డి, కొండా ప్రశాంత్‌రెడ్డి, మైనార్టీ సెల్ అధ్య క్షుడు ఫారూఖ్, నాయకులు రాజ్‌గోపాల్‌రెడ్డి, నర్సిం హులు, కృష్ణవర్ధన్‌రెడ్డి, హరిబాబు తది తరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదాలపై అప్రమత్తంగా ఉండాలి

పోలీసులకు సూచనలిస్తున్న ఎస్పీ జానకి

● పాలమూరు ఎస్పీ జానకి

బాలానగర్, జనవరి 11: 44వ జాతీయ రహదారిపై ప్రమాదాలు చోటు చేసుకోకుండా అనుక్షణం అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ జానకి పోలీసులను ఆదే శించారు. జాతీయ రహదారిపై బాలాన గర్ మ ండల కేంద్రంలో పైవం తెన నిర్మి స్తున్న ప్రాంతాన్ని శనివారం ఎస్పీ పరిశీ లించారు. వంతెన నిర్మాణం జరుగు తున్న ప్రాంతాల్లోని సర్వీసు రోడ్లపై అడ్డం కులు లేకుండా తగిన చర్యలు తీసుకోవా లని సూ చించారు. ముఖ్యంగా సంక్రాంతి పండుగ నేపథ్యం లో సొంత గ్రామాలకు వెళ్లేవారి వాహనాలతో జాతీయ రహదారిపై రద్దీ పెరి గొదని, ఈ సమయంలో ప్రమాదాలు చోటుచేసుకు నేం దకు అవకాశాలున్నాయని, ఎక్కడ ఏ చిన్న ప్రమాదం జరిగినా ట్రాఫిక్ స్తంభించిపోకుండా ఎప్పటికప్పుడు రహ దారిపై పోలీసులు పర్య వేక్షిస్తుండాలన్నా రు. పండుగ సందర్భంగా దూరప్రాంతా లకు వెళ్తు న్న వాహనాలకు ప్రమాదాలు జరిగి ప్రాణనష్టం కలుగకుండా పోలీ సులు అప్రమత్తంగా విధులు నిర్వహిం చాలని సూ చించారు. ఆటోలు, జీపులు, ట్రాక్టర్లు సర్వీసు రోడ్లపై నిలుపకుండా తగిన చ ర్యలు తీసు కోవాలని తెలిపారు. పై వ ం తెన నిర్మాణం పనులు చేస్తున్న అధికారులు, సిబ్బందికి ఎస్పీ పలు సూ చనలు చేశారు. డీఎస్పీ వెంక టేశ్వ ర్లు, జడ్చర్ల రూరల్ సీఐ నాగార్జున గౌడ్, ఎస్సై తిరుపాజీ తదితరులు పాల్గొన్నారు.

ఖోఖో రన్నరప్‌గా ఉమ్మడి జిల్లా జట్టు

బహుమతి అందుకుంటున్న పాలమూరు జట్టు

మహబూ బ్‌నగర్ అర్బన్, జనవరి 11: వరంగల్ జిల్లా గీసు కొండలో జరి గిన రాష్ట్రస్థాయి ఖోఖో టోర్నీలో ఉమ్మడి మహ బూబ్‌నగర్ జిల్లా బాలికల జట్టు రన్నర ప్‌గా నిలిచింది. లీగ్ కమ్ నాకౌట్ పద్ధతిలో జరుగుతున్న పోటీలో మహ బూ బ్‌నగర్ జట్టు 06-09 పాయిట్ల తేడాతో రంగారెడ్డి జట్టు విజయం సాధిం చింది. ఈ సందర్భంగా ఖోఖో ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు ఒబేదుల్లా కొత్వాల్, ప్రధాన కార్యదర్శి విలియం,కోచ్ రూప అభినందించారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

రియల్ ఎస్టేట్

★ ప్రజా రియల్ ఎస్టేట్ కల్వకుర్తి టౌన్‌లో ప్లాట్లు మరియు ఇండ్లు అమ్మదలచిన వారు, కొనదలచిన వారు సంప్రదించండి.
సెల్: 9059211546.
NT-MBNR

ప్రకటన

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా వివారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777748

హోరాహోరీగా..

● ఉత్సాహంగా జాతీయ స్థాయి హ్యాండ్‌బాల్ పోటీలు
● నువ్వా.. నేనా అన్నట్లు పోటీపడిన జట్లు
● రెండోరోజు తెలంగాణ జట్ల శుభారంభం
● క్రీడాకారులను పరిచయం చేసుకున్న ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి

తలబడుతున్న తెలంగాణ-జమ్మూకశ్మీర్ జట్లు

మహ బూబ్‌నగర్ అర్బన్, జనవరి 11: జిల్లా కేంద్రంలోని స్టేడియం మైదానంలో రెండో రోజు 68వ జాతీయ స్థాయి హ్యాండ్‌బాల్ పోటీలు శనివారం హోరాహోరీగా కొనసాగు తున్నాయి. ఈనెల 14 వరకు జరిగే ఈ పోటీలో కొన్ని జట్లు నువ్వా.. నేనా అన్న ఠిలో పోటీపడు తున్నాయి. రెండో రోజు తెలంగాణ జట్టు బాల, బాలికలు శుభారంభం చేశాయి.

క్రీడలతో మానసిక వికాసం: ఎమ్మెల్యే యెన్నం

క్రీడాలు మానసిక వికాసానికి దోహదం చేస్తాయని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివా స్‌రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలో రెండో రోజు జరుగుతున్న హ్యాండ్‌బాల్ పోటీలకు ఆయన హాజరై క్రీడాకారులను పరి చయం చేసుకున్నారు. ఈ సంద ర్భంగా హ్యాండ్‌బాల్ టోర్నీలో కేటా యించిన గదులు, బెడ్లు సరైన వస తులు సక్రమంగా లేవని మొదటి రోజు కోచ్, అఫీ షియల్స్ నిరసన వ్యక్తం చేయగా.. సాయంత్రంలోగా ఎలాంటి ఇబ్బందుల్లేకుండా వసతులు కల్పిస్తామని నిర్వా హకులు సర్దిచెప్పారు. శనివారం ఇదే విషయాన్ని ఓ కోచ్ ఎమ్మెల్యే శ్రీనివాస్‌రెడ్డి దృష్టికి తీసు కొచ్చాడు. క్రీడాకారులు, కోచ్, అఫీషియల్స్‌కు ఎలాంటి ఇబ్బం దులు లేకుండా చూ డాలని ఎమ్మెల్యే సూచించారు.

రెండోరోజు మ్యాచ్‌లో ఇలా..

బాలికల విభాగంలో తెలంగాణ జట్టు 19 - 04 తేడాతో జమ్మూకాశ్మీర్‌పై విజయం సాధించగా.. మహారాష్ట్ర జట్టు 18 -01 తేడాతో ఐబీఎ స్ ఓ స్‌పై, బీహార్ 14 - 11 తేడాతో ఢిల్లీ, హిమా చ్ ప్రదేశ్ 13 - 06 తేడాతో మణిపూర్‌పై, సీబీ ఎస్ఈ 11 - 10 తేడాతో కర్ణాటకపై, కేవీఎస్ 10 - 05 తేడాతో త్రిపురపై, ఛత్తీస్‌ఘడ్ 13 -10 తేడాతో డీఏవీపై, సీవీఎస్ఈ 10 - 03 లఢక్‌పై, రాజస్తాన్ 23 - 01 ఐపీఎ స్ ఈపై, వెస్ట్ బెంగాల్ 11 - 04 అస్సాంపై, పుదుచ్చేరి 16 - 05 చండీఘర్‌పై, ఆంధ్రప్రదేశ్ 13 - 04 జమ్మూకశ్మీర్‌పై, తమిళనాడు 19 - 07 డీఏవీపై, వెస్ట్ బెంగాల్ 12 - 06 కేవీ ఎ స్‌పై, కర్ణాటక 15 - 12 మధ్య ప్ర దే్‌పై, హిమా చ్ ప్రదేశ్ 11 - 01 జార్ఖండ్‌పై, పంజాబ్ 13 - 12 బీహార్‌పై, గుజ రాత్ 16 - 10 మహారాష్ట్రపై, బాలుర విభాగంలో తెలం గాణ జట్టు 21- 09 తేడాతో మధ్య ప్రదేశ్‌పై విజయం సాధిం చగా.. హరియాణా 22 - 10 తేడాతో పుదుచ్చేరిపై, కర్ణాటక 13- 04 లఢక్‌పై, ఛత్తీస్‌ఘడ్ 17 - 13 మణిపూర్‌పై, చండీ ఘర్ 30 - 09 సీబీఎ స్‌పై, వెస్ట్ బెంగాల్ 29 - 12 త్రిపు రపై, గుజరాత్ 20 - 18 మహారాష్ట్రపై, ఉత్తరప్రదేశ్ 20 - 14 జమ్మూకశ్మీర్‌పై, రాజస్తాన్ 23 - 08 సీఐఎస్‌సీఈపై, కేరళ 21 - 16 హిమా చ్ ప్రదే్‌పై, డీఏవీ 30 - 14 సీబీఎ స్‌సీడ బ్లువోస్, బీహార్ 15 - 07 కర్ణాటకపై, కేవీఎస్ 19 - 11 పుదుచ్చేరిపై, ఛత్తీస్‌ఘడ్ 22 - 14 విద్యా భారతిపై, ఆం ధ్రప్రదేశ్ 24 -21 సీబీఎ స్‌పై, త్రిపుర 12 -07 అ స్సాంపై, పంజాబ్ 22 -10 ఐపీఎ స్‌పై, మహారాష్ట్ర 22 - 13 ఒడి శాపై విజయం సాధించాయి. కార్యక్రమంలో ముడా చైర్మన్ గోపాల్ యాదవ్, వినోద్ కుమార్, ఎస్‌జీఎఫ్ కార్యదర్శి శార దా బాబు, జీయా వుద్దీన్, ఆసిఫ్ తదితరులు పాల్గొన్నారు.

వడ్డె ఓబన్న స్ఫూర్తితో ముందుకు సాగాలి

నారాయణపేట టౌన్, జనవరి 11 : వడ్డె ఓబన్న స్ఫూర్తితో ముందుకు సాగాలని ఆర్డీవో రాంచందర్ అన్నారు. శనివారం పట్ట ణంలోని కలెక్టర్ కార్యాలయంలో జిల్లా వెను క జిన తరగ తుల ఆధ్వర్యంలో వడ్డె ఓబన్న 218వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీవో రాంచందర్ వడ్డె ఓబన్న చిత్రపటానికి పూలమాల వేసి నివా ళులర్పించారు. వడ్డెర సంఘం ఆధ్వర్యంలో పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద ఓబన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివా ళులర్పించారు. కార్యక్రమంలో వెనుక జిన తరగ తుల అభివృద్ధి శాఖ జిల్లా అధికారి అబ్దుల్ ఖలీల్, ఎస్సీ సంక్షే మశాఖ అధికారి ఉమాపతి, వడ్డెర సంఘం జిల్లా అధ్యక్షుడు దత్తు, మహిళా అధ్యక్షురాలు సత్యమ్మ, వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాస్, ఉపాధ్య క్షుడు వెంకట్రా ములు, కోశా ధికారి కృష్ణ, సహాయ కార్యదర్శి గంగప్ప, నాయకులు వెంకట్రాములు, బాల్‌రాజ్ తదితరులు పాల్గొన్నారు.

వడ్డే ఓబన్నకు ఘననివాళి

హన్వాడ, జనవరి 11: మండలంలోని యారోనిపల్లి,

హన్వాడలో నివాళులర్పిస్తున్న నాయకులు

పేట కలెక్టరేట్‌లో నివాళులర్పిస్తున్న అధికారులు

హన్వాడలో శనివారం బీఆర్ఎస్ ఆధ్వర్యంలో తెలంగాణ పోరాట యోధుడు వడ్డే ఓబన్న జయంతి నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివా ళు ర్పించారు. అనంతరం బీఆర్ఎస్ నాయకుడు అనంతరెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ ఏర్పడిన తర్వాత మొద టిసారిగా ఓబన్న జయంతి నిర్వ హిం చడం సంతో షంగా ఉందన్నారు. కార్యక్రమంలో వడ్డెర సంఘం నాయకులు వెంకటేశ్, బాలయ్య, రాకమయ్య, రాకేశ్, వెంకటయ్య పాల్గొన్నారు.

విద్యానిధికి విరాళం..

కలెక్టర్‌కు విరాళం అందజేస్తున్న రిషి విద్యా సంస్థల చైర్మన్ వెంకటయ్య

మహ బూబ్‌నగర్ మున్సిపాలిటీ, జనవరి 11: మహ బూబ్‌నగర్ విద్యానిధికి విరాళం.. నిరు పేదలకు విద్యా దానమని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివా స్‌రెడ్డి అన్నారు. కలె క్టరేట్‌లో కలెక్టర్ విజ యేందిరబోయికి విద్యానిధికి దాతలు అందించిన విరాళాలు రూ.4.95లక్షల చెక్కును శనివారం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. విద్యానిధికి ఇచ్చే ప్రతి రూపాయి పేద పిల్లల విద్య, ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి ఖర్చు చేస్తా మని స్పష్టం చేశారు. అలాగే ఎస్‌సీఈఆర్‌టీ రిటైర్డ్ ప్రొఫె సర్ జన్ను రాఘవులు జ్ఞాపకార్థం ఆయన భార్య టీచర్ జన్ను పుష్పలత, కుమారులు జన్ను విశ్వనాథ్, జన్ను అమ రేందర్ రూ.4ల క్షు వెచ్చించి ఆధునీకరించిన డైట్ కళాశాల ప్రిన్సిపాల్ భవనాన్ని శనివారం ప్రారంభిం చారు. ఆయా కార్యక్రమాల్లో రిషి విద్యా సంస్థల చైర్మన్ వెంకటయ్య, ముడా చైర్మన్ లక్ష్మణ్‌యాదవ్, మార్కెట్ కమిటీ చైర్మన్ బెక్కరి అనిత, డైట్ కళాశాల ప్రిన్సిపాల్ మహ్మద్ మేరాజుల్లా ఖాన్‌పాల్గొన్నారు.

కారును ఢీకొట్టిన లారీ

జడ్చర్ల, జనవరి 11: మండలంలోని బూరెడ్డిపల్లి కూ డ జిలో 44వ జాతీయ రహదారిపై శనివారం ఉదయం 6:30గంటల సమయంలో కారును లారీ ఢీకొ ట్టిన ఘటన చోటుచేసుకున్నది. ఘటనలో కారులో ప్రయా ణిస్తున్న కడప జిల్లాకు చెందిన సాయిచరణ్ కుటుంబ సభ్యులకు స్వల్ప గాయాల య్యాయి. హైదరాబాద్ నుంచి కడపకు వెళ్తున్న కారును బూరెడ్డిపల్లి కూడ జిలో వెనుక నుంచి వేగంగా కర్నూల్ వైపు వెళ్తున్న లారీ ఢీకొ ట్టింది. ఈ ఘటనలో లారీ కారును దాదాపు 50మీటర్ల వరకు ముందుకు తీసుకెళ్లింది. ప్రమాదంలో కారులో ప్రయా ణిస్తున్న వారు బతికి ప్రాణాలతో బయటపడ్డారు. గాయప డి వారిని 108లో చికిత్స అందించారు.

పురుగు మందు తాగి వ్యక్తి ఆత్మహత్య

దేవరకద్ర రూరల్(చిన్నచింతకుంట), జనవరి 11: ఒంటరి తనంలో ఉండ లేక మనస్తాపం చెందిన ఓ వ్యక్తి పురు గు మందు తాగి ఆత్మహత్యకు పాల్పడిన ఘటన చింతకుంట మండలంలో చో టుచేసుకున్నది. ఎస్సై శేఖ ర్ కథనం ప్రకారం.. చిన్న చింతకుంట మండలం గూ డూరుకు చెందిన మేదరి భాస్కర్(25)తన తల్లితో గ్రా మంలో ఉం డేవాడు. నాలు గేండ్ల కిందట తల్లి అనా రో గ్యంతో మృతిచెందింది. అప్పటి నుంచి గ్రామంలో ఒం టరిగా ఉం టున్నాడు. కాగా, ఒంటరితనం భరిం చలేక 1వ తేదీన పురు గు మందు తాగి ఆత్మహత్యకు పాల్ప డ్డాడు. గమనించిన బాధితుని నాన్నమ్మ కాంతమ్మ స్థాని కుల సహాయంతో వనపర్తి దవాఖానకు తరలించారు. చికిత్స పొందుతూ శనివారం ఉదయం మృతి చెందాడు. కేసు నమోదు చేసి విచారించనున్నట్లు పేర్కొన్నారు.

బాదేపల్లి పాఠశాల పూర్వ విద్యార్థుల సమావేశం

సమావేశమైన బాదేపల్లి పాఠశాల పూర్వ విద్యార్థులు

జడ్చర్ల, జనవరి 11: బాదేపల్లి బాలుర ఉన్నత పాఠ శాల పూర్వ విద్యార్థుల సమావేశాన్ని శనివారం నిర్వ హించారు. బాదేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల శతాబ్ది ఉత్సవాలను నిర్వహిం చడానికి ఈ సమా వేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో 1925 నుంచి 2018 వరకు చదివిన విద్యార్థుల వివరాలను సేకరించేందుకు నిర్ణయం తీసుకున్నారు. పాఠశాల శతాబ్ది ఉత్సవాలను కనీవిని ఎరుగని రీతిలో ఉత్సవా లను నిర్వహించి నియోజకవర్గానికి తలమానికంగా నిర్వ హించుకుందామని ఉత్సవాల కోఆర్డి నేషన్ కమిటీ సభ్యులు నిర్ణయించారు. ఈ శతాబ్ది ఉత్సవాల్లో ప్రతి పూర్వవిద్యార్థి భాగస్వామ్యమయ్యేలా కృషిచే యాల న్నారు. సమావేశంలో రఘురాం గౌడ్, ఉమాశంకర్ గౌడ్, కృష్ణ, రమ ణాచార్యులు, ఇబ్రహీం, ఆనంద్, పర్మ టయ్య, రాఘవేందర్, అయూబ్, తాహేర్, గోపాల్, రంగ బాబు, రాజుగౌడ్ తదితరులు ఉన్నారు.

కందులు @ రూ.8,855

నారాయణపేట టౌన్, జనవరి 11 : పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డుకు శనివారం 145 క్వింటాళ్ల తెల్లకం దులు విక్ర యానికి రాగా, క్వింటా గరి ష్ఠంగా రూ.8,855, కనిష్ఠంగా రూ.6,529 ధర పలి కాయి. అలాగే 1,022 క్వింటాళ్ల ఎర్రకందులు విక్రయా నికి రాగా, క్వింటాకు గరిష్ఠంగా రూ.8,303, కనిష్ఠంగా రూ.6,230 ధర పలికాయి. 31 క్వింటాళ్ల సోనారకం ధాన్యం విక్రయానికి రాగా, క్వింటాకు గరిష్ఠంగా రూ.2,478, కనిష్ఠంగా రూ.2,429 ధర పలికింది. 4 క్వింటాళ్ల హంసరకం ధాన్యం విక్రయానికి రాగా, క్వింటాకు రూ.2,212 ధర పలికినట్లు యార్డు సూపర్ వైజర్ లక్ష్మణ్ తెలిపారు.

గ్రామీణ యువత క్రీడల్లో రాణించాలి

దేవరకద్ర, జనవరి 11: గ్రామీణ ప్రాంతంలోని యువత క్రీడల్లో రాణించాలని జీకేఆర్ ఫౌండేషన్ చైర్మన్ కొన రాజశే ఖర్ సూచించారు. శనివారం మండలంలోని చిన్నరాజమూ ర్‌లో మండల స్థాయి కబడ్డీ పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడుతూ.. గ్రామాల్లో యువత క్రీడల్లో రాణించాలన్నారు. క్రీడలు మాన సిక ఉల్లాసానిస్తాయని, క్రీడాకారులు గెలుపోటములను సమా నంగా తీసుకోవాలన్నారు. సెల వుల్లో విద్యార్థులు తమ గ్రామా లకు వచ్చినప్పుడు సమ యాన్ని వృథా చేయకుండా క్రీడల్లో పాల్గొనాలని సూచించారు. కార్యక్రమంలో గ్రామస్తులు, క్రీడా కారులు తదితరలు పాల్గొన్నారు.

పేరపల్లలో క్రికెట్ పోటీలు

నారాయ ణపేట రూరల్, జనవరి 11 : మండలంలోని పేర పల్లలో శనివారం ప్రీమియర్ లీగ్ క్రికెట్ పోటీలు ప్రారం భము య్యాయి. పోటీలను డాక్టర్ మదన్‌మోహ న్‌రెడ్డి టాస్ వేసి ప్రారం భించారు. అలాగే స్నేహ దవా ఖాన సౌజన్యంతో క్రీడ కారులకు జెర్సీలను అంద జేశారు. ఈ సందర్భంగా మదన్‌మో హన్‌రెడ్డి మాట్లాడుతూ క్రీడలు శారీరక ధృడ త్వాన్ని పెంచి ఆరో గ్యకర మైన జీవి తానికి ఎంతో ఉప యోగపడ తాయన్నారు.

జాజాపూర్‌లో..

మండలంలోని జాజాపూర్‌లో శనివారం జేపీఎల్ క్రికెట్ పోటీలు ప్రారం భించినట్లు నిర్వాహకులు రవి, వెంకటేశ్, లక్ష్మణ్, హరీశ్‌గౌడ్, శివకుమార్ తెలిపారు.

రోడ్డు భద్రతా నిబంధనలు పాటించాలి

మరికల్,జనవరి 11: ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియ మాలను పాటించాలని, వాహనదారులు హెల్మెట్ లేకుండా ప్రయాణం చేయొద్దని మోటర్ వెహికిల్ ఇన్‌స్పెక్టర్ దీప్తి వాహ నదారులకు సూచించారు. శనివారం మండల కేంద్రంలోని ఆటోస్టాండ్ వంద్ద ఆటోడ్రైవర్లు, వాహనదారులకు రోడ్డు నిబం ధనలపై అవగాహన కల్పించారు. రోడ్డు భద్రతా వారోత్సవా లను పురస్కరిం చకొని ప్రజలకు అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో రాఘవేందర్‌రెడ్డి, ఆటో యుని యన్ నాయకులు పాల్గొన్నారు.

జీపీగా ఏర్పాటు చేయాలి

మరికల్, జనవరి 11 : మండలంలోని గాజులయ్య తండాను ప్రత్యేక పంచాయతీగా ఏర్పాటు చేయాలని శని వారం మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరికి తండాకు చెందిన యువకులు వినతిప్రతం అందజేశారు. ఈ సందర్భంగా తండాకు చెందిన యువకులు మాట్లాడుతూ బుడ్డెగాని తండా పంచాయతీ పరిధిలో ఉన్న గాజులయ్య తండాలో 350మంది ఓటర్లు, 600కు పైగా జనాభా ఉండగా పంచాయతీగా ఏర్పాటు చేయాలన్నారు. కార్యక్రమంలో తండాకు చెందిన యువకులు రాజునాయక్, బాసునాయక్, రాంసిం గ్‌నాయక్, చిన్నశంకర్ నాయక్, లక్ష్మణ్ నాయక్, రాజునాయక్ తదిత రులు పాల్గొన్నారు.

ఊరెళ్తే జాగ్రత్తలు పాటించాలి

నారాయ ణపేట, జనవరి 11 : సంక్రాంతి సందర్భంగా సెల వుల్లో గ్రామాలకు వెళ్లేవారు జాగ్రత్తలు తీసు కోవాలని ఎస్సై వెంక టేశ్వర్లు తెలిపారు. శనివారం విలేకరులతో మాట్లాడుతూ ప్రజలను అప్రమత్తం చేసేం దకు బస్టాండ్లు, ప్రధాన చౌర స్తాల్లో ఫెక్సీలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఇతర ప్రాంతాలకు వెళ్లేవారు పోలీస్‌స్టేషన్లో సమాచారం ఇచ్చి వెళ్లా లన్నారు. అత్యవసర సమయంలో డయల్ 100 లేదా ఎస్సై 8712670404 నెంబర్‌కు సమాచారం ఇవ్వాలన్నారు.

జాతీయ స్థాయి ఖోఖోకు ఎంపిక

మాగ నూరు(కృష్ణ), జనవరి 11: జాతీయస్థాయి ఖోఖో పోటీలకు కృష్ణ మండలంలోని కున్సి పాఠశాల విద్యార్థి ఎంపి కైనట్లు పీఈటీ సౌమ్య శనివారం ప్రకటనలో తెలిపారు. కామా రెడ్డిలో నవంబర్‌లో రాష్ట్రస్థాయిలో జరిగిన అండర్-14 బాలి కల ఖోఖో విభాగంలో విద్యార్థిని తనూజ పాల్గొని అత్యుత్తమ ప్రతిభ కనపరిచి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైనట్లు తెలి పారు. ఈనెల 10నుంచి మహారాష్ట్రలో కొల్లా పుల్‌లో జరిగే జాతీయ స్థాయి అండర్-14 బాలికల విభాగంలో తెలంగాణ ఖోఖో జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తుందని తెలిపారు. జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన తనూజను హెచ్ఎం సంతోషి, అమ్మ-ఆదర్శ పాఠశాల చైర్మన్ దీప, ఉపాధ్యాయ బృందం అభినందించి శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో నరేందర్, రమేశ్, ఉషా, నాగేశ్ తదితరులు పాల్గొన్నారు.

తనూజను సన్మానించిన ఉపాధ్యాయ బృందం

అర్హులను ఎంపిక చేయాలి

● అదనపు కలెక్టర్ బెన్‌షాలమ్

నారాయణపేట టౌన్, జనవరి 11 : ఈనెల 26న అమలు చేస్తున్న కొత్త పథకాలకు క్షేత్రస్థాయిలో పరి శీ లించి అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేయాలని అదనపు కలెక్టర్ బెన్‌షాలమ్ అధికారులను ఆదేశించారు. శని వారం కలెక్టర్ కార్యాలయంలో జిల్లా అధికారులు, తాసీ ల్దార్లు, ఎంపీడీవోలు, ప్రత్యేక ధికారులు, ఎంపీవోలు, వ్యవసాయశాఖ అధికారులతో సమీక్ష నిర్వ హించి మాట్లా డారు. ఈనెల 26న ప్రభుత్వం ప్రారం భించనున్న కొత్త పథకాల(రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు) అమలుపై జిల్లా లోని అన్ని గ్రామాల్లో గ్రామస భలు, మున్సిపాలి టీల్లో వార్డు సభలు నిర్వ హించేం దకు సన్నా హాలు చేసు కోవాల న్నారు. ఒక్కో మండలానికి నలుగురు మండల స్థాయి అధికారులు, గ్రామ స్థాయిలో రెవెన్యూ, ఏఈవో, పంచా యతీ కార్యదర్శులతో కూడిన బృందాన్ని ఏర్పాటు చేయా లన్నారు. ఈనెల 16 నుంచి 20 వరకు క్షేత్రస్థాయిలో ప్రభుత్వ నిబం ధనలు అనుసరించి లబ్ధిదారుల ముసా యిదా జాబితా తయారు చేసు కోవాలన్నారు. ఈనెల 20 నుంచి 24 వరకు గ్రామాలు, వార్డుల్లో గ్రామస భలు నిర్వ హించి లబ్ధిదారుల ముసాయిదా జాబితా ప్రక టించాల న్నారు. సభల సమన్వయం, నిర్వహణ కోసం మల్టీ డిస్‌ప్లీ నరీ బృందాన్ని క్లస్టర్ల వారీగా నియ మించాలన్నారు. గ్రామ సభల్లో ఇందిరమ్మ కమిటీలను భాగస్వామ్యం చేయాలన్నారు. గ్రామ సభల్లో ఏవైనా అభ్యంతరాలు వస్తే స్వీకరించి విచారణ అనంతరం లబ్ధిదారులను ఎంపిక చేయాల్సి ఉంటుందన్నారు. అర్హులైన లబ్ధిదారుల డాటా ఎంట్రీ చేసి కలెక్టర్‌కు నివేదిక ఇవ్వాలన్నారు. సమా వే శంలో ట్రైనీ కలెక్టర్ గరిమనరుల, ఆర్డీవో రాంచందర్, జెడ్పీ సీఈవో భాగ్యలక్ష్మి, డీపీవో కృష్ణ పాల్గొన్నారు.

నేరాలను నియంత్రించాలి

నారాయణపేట, జనవరి 11 : జిల్లాలో నేరాల నియం త్రణపై పోలీసులు ప్రత్యేక దృష్టి సారించాలని డీఎస్పీ లింగయ్య అన్నారు. శనివారం పట్టణంలోని డీఎస్పీ కార్యా లయంలో మక్తల్, మరికల్, కోస్గి మండలాల పోలీసు అధి కారులతో నెలవారి సమీక్ష నిర్వ హించి మాట్లాడారు. గ్రేవ్, నాన్‌గ్రేవ్ కేసుల గూర్చి అడిగి తెలుసుకున్నారు. పెండిం గ్‌లో ఉన్న కేసులను తగ్గించేం దకు సమర్థవంతంగా పనిచే యాలన్నారు. కేసు నమోదు నుంచి చార్జిషీట్ వరకు ప్రతి విషయాన్ని కూలంకుషంగా పరిశోధన చేయాలన్నారు. ఎస్సీ, ఎస్టీ, పోక్సో, గ్రేవ్ కేసులను త్వరితగతిన విచారణ పూర్తి చేయాలన్నారు. పెరుగుతున్న టెక్నాల జీ అంది పు చ్చుకోవాలన్నారు. నేరాల నియంత్రణ కోసం నిరంతరం పెట్రోలింగ్ నిర్వ హించాలని, పాత నేరస్తులపై నిఘా ఉంచా లన్నారు. సమావేశంలో సీఐలు చంద్రశేఖర్, రాజేందర్‌రెడ్డి, దస్రూనాయక్, ఎస్సైలు భాగ్యలక్ష్మీరెడ్డి, రాము, రమేశ్, కుర్మయ